తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP







# ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల స్కామ్

## నిరుద్యోగులతో రాజకీయ డ్రామాలు

## పాలమూరును ముంచిన కెసిఆర్: మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

మహబూబ్‌నగర్,జూలై15: బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులతో రాజకీయాలు చేయాలని చూస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంటట్ రెడ్డి మండిపడ్డారు. తాము మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ నిరుద్యోగుల గురించి ఎప్పుడు మాట్లాడలేదని ఇప్పుడు డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు మంచి చేయాలని చూస్తుంటే తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. పాలమూరు, కొడంగల్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరలోనే వాటిని పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో నలుగురు ఎమ్మెల్యేలే మిగులుతారని మిగిలినవారంతా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతారని చెప్పారు. కరీంనగర్ లో ఓడిపోతానని తెలిసి కేసీఆర్ మహబూబ్ నగర్ నీటిని కరీంనగర్ కు తరలించాడని ఆరోపించారు. రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుకు తీరని అన్యాయం చేశారన్నారు. ప్రాజెక్టుల పేరిట కోట్ల రూపాయల స్కాంకు కేసీఆర్ తెరతీశారని అన్నారు. హరీష్ రావు, కేటిఆర్ లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మహబుబ్‌నగర్‌కు మంచి రోజులు తెస్తామని చెప్పారు. ఎవరెన్ని చేసినా తాము ఇచ్చిన హామీలను నెరవేర్చే ముందుకు వెలుతున్నామన్నారు. కొడంగల్ కు బీఆర్ఎస్ నిధులు ఇవ్వలేదని కానీ ఈరోజు కొడంగల్‌కు వరాల జల్లు కురుస్తోందని చెప్పారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నామని చేసిన తప్పుకు అందరూ శిక్ష అనుభవించాల్సిందేనని రాబోయే రోజుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతోందని చెప్పారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ప్రాజెక్టుల పేరిట మాజీ సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయల స్కాం కు తెరలేపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన పాలమూరుకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ భారీ అప్పుల ఊబిలో నెట్టివేశారని ఫైర్ అయ్యారు.

మిగతా 2లో..

# భవిస్యత్ తరాలకోసం మొక్కలు నాటాల్సిందే

## ప్రభుత్వాలు కూలుస్తామంటే ఊరుకోవాలా?
## బండి సంజయ్, కెటిఆర్‌ల తీరుపై మండిపడ్డ పొన్నం

కరీంనగర్,జూలై15: భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాల్లో 43 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ అలవాటు అందరి జీవితంలో భాగం కావాలని కోరారు..ప్రభుత్వం మొక్కలు పంపిణీ చేస్తోంది. ఎన్ని చేసినా ప్రజల సహకారం కావాలి. కాలుష్యం తగ్గి వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే అందరూ దీనిపై దృష్టి సారించాలి. ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలి. ఇది ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల కార్యక్రమంగా,

మిగతా 2లో..

## సచివాలయ ముట్టడికి యత్నించిన

# బిసి జనసభ

## సచివాయంలోకి చొచ్చుకునిపోయే యత్నం

## రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్

## అరెస్టులను ఖండించిన కెటిఆర్

హైదరాబాద్,జూలై 15: తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

మిగతా 2లో..




# కాటమ్మ పథకం కెసిఆర్ ప్రభుత్వానిదే

## అప్పట్లోనే 15కోట్లు కేటాయించామన్న మాజీమంత్రి

హైదరాబాద్,జూలై15: కాటమయ్య రక్షణ కవచం పథకం కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన కాటమయ్య మోకులు మాజీ సీఎం కేసీఆర్ హయాంలో తయారైనవే అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విధించిన కోడ్ వల్ల అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని లబ్దిదారులకు ఇవ్వలేకపోయినట్లు ఆయన చెప్పారు. మోకుల తయారీకి కేసీఆర్ ప్రభుత్వంలోనే రూ.15కోట్లు మంజూరు చేసినట్లు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సర్దార్

మిగతా 2లో..

# భవిష్యత్ తరాలకోసం మొక్కలు నాటాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. భాజపా ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలను కూల్చింది. ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోవాలా? డిసెంబర్ 3 వరకు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే ఆలోచనే లేదు. ప్రభుత్వాన్ని కూల్చుతామని మీరంటుంటే.. నిలబెట్టడానికి వారు వస్తున్నారు. మేం ధర్మం తప్పలేదు.. ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలు. కులగణనపై మరో రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బండి సంజయ్, కేటీఆర్ తీరు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టే ఉందన్నారు. బీజేపీలో చేరాలంటే రాజీనామా చేసి పార్టీలో చేరాలన్న బండి సంజయ్ కు కౌంటర్ ఇచ్చారు పొన్నం. బీజేపీ కూల్చిన ప్రభుత్వాల్లో ఎంత మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే..చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు మంత్రి పొన్నం. తాము ధర్మం తప్పలేదని.. కుల గణనపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. డిసెంబర్ 3 వరకు ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్న ఆలోచన తమకు లేదన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామని బీఆర్ఎస్ అంటుంటే....నిలబెట్టడానికి ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలని అన్నారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ కు చెందిన 9 మంది ఎమ్మెల్యేలు, ఆరుగుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసింది. మరో ఐదారుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్దంగా ఉన్నారని తెలుస్తోంది.

# కాటమ్మ పథకం కెసిఆర్ ప్రభుత్వానిదే

మొదటిపేజీ తరువాయి..

సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామని చెప్పారు, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. బీసీ ఆత్మ గౌరవ భవనాలను పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని హితవు పలికారు. కల్లు దుకాణాలకు శాశ్వత లైసెన్సులు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీని వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. గీత కార్మికుల పెన్షన్ రూ.4వేలకు పెంచాలని, అలాగే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.10లక్షలు చేయాలని, ద్విచక్రవాహనాలు(మోపెడ్) వెంటనే వారికి ఇవ్వాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# గీతా కార్మికులను గౌరవిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు!!

## వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ సంఘం నాయకుడు శ్రీనివాస్ గౌడ్!!

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 15(ప్రజా జ్యోతి):** గీత కార్మికులు చెట్టు ఎక్కి ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఇందుకు నిదర్శనమే ఇటీవల హైదరాబాద్ లష్కర్ గూడ లో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ చేసే కార్యక్రమం.ఈ రాష్ట్రంలోని గౌడ కులస్తులు గీత కార్మికులు ఎప్పటికీ మర్చిపోలేని విషయం అని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ సంఘం నాయకుడు బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని గౌడ కులస్తులకు గీత కార్మికుల కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇద్దరు కూడా కులస్తులను గౌరవిస్తూ పలు మంత్రి పదవులే కాక మరియు ఇతర క్యాబినెట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గౌడ కులస్తులకు గర్వకారణమని, శ్రీనివాస్ గౌడ్ అన్నారు.అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు పోవడంతో గౌడ కులస్తులకు చేతి వృత్తి పని నిలిచిపోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములలో, మరియు గుట్టలలో శిఖం భూములలో ఇనాం



భూముల లో వివిధ రకాల ప్రభుత్వ భూములలో ఈత చెట్లు వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం హర్షించదగ్గ విషయం అని, వారికి జిల్లా గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు, వారి చలువ వలన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సహకారంతో తనకు వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు, అంతేగాక గౌడ సంఘానికి ఇంత సహాయం చేస్తున్నందుకు వారి సేవలకు మేమంతా వారికి రుణపడి ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల స్కామ్

రోజు ప్రభుత్వ ఉద్యోగులకు తమ ప్రభుత్వంలో మొదటి తారీఖున జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. మహబుబ్ నగర్ జిల్లా ప్రజలను మోసం చేసి పక్క రాష్ట్రాలకు పంపి వారిని లేబర్‌గా మార్చారని మండిపడ్డారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లాలో కట్టిన ఒక్క ప్రాజెక్టు పాలమూరుకు ఉపయోగ పడలేదని మండిపడ్డారు. మహబుబ్ నగర్ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. 0 బిల్లులతో ప్రతి పేదవాడికి కరెంట్ బిల్లులు లేకుండా చేస్తున్నామని వివరించారు. భద్రాచలం రాముల వారి సన్నిధి నుంచే ప్రతి పేదవాడికి రూ. 5లక్షలతో డబుల్ బెడ్ ఇల్లు కేటాయించే కార్యక్రమాన్ని చేపడుతామని ప్రకటించారు.

# సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ



మొదటిపేజీ తరువాయి..

చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెల్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగలు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రెటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యానన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలివస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ఇదిలావుంటే నిరుద్యోగ యువకులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గ పూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వారి సమస్యలను సానుకూల థృక్పథంతో నెరవేర్చాల్సింది పోయి నిర్భంధం పెడతూ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల డిమాండ్ల కోసం సెక్రటేరియేట్ ముట్టడికి ప్రయత్నించిన రాజారాం యాదవ్ సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయటాన్ని కేటీఆర్ ఖండించారు. రాజారాం యాదవ్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నమ్మబలికిన సర్కార్ ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావటం, శాంతియుతంగా ఆందోళన చేయటం కూడా ఈ ప్రజాపాలన నిషేధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అణిచివేత ధోరణిని సాగిస్తుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన రాజారాం యాదవ్ సహా మిగతా విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారిని ఇప్పుడు పట్టించుకోవటం మానేసిందని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించకుంటే ఏ నిరుద్యోగులను రెచ్చగొట్టి గద్దెనెక్కారో ఇప్పుడు వాళ్లే ఈ ప్రభుత్వం పతనానికి కారణమవుతారన్నారు. నిరుద్యోగ డిమాండ్లను పరిశీలించకుండా ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి అవలంభిస్తే తప్పకుండా బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ వారి సిల్క్ ఆఫ్ ఇండియా ఎగ్జిబిషన్

## - శ్రీనగర్ కాలనీలో జులై 19 నుండి 25 వరకు చేనేత ప్రదర్శనలు
## - పోస్టర్ ఆవిష్కరించి సందడి చేసిన రత్న మెహెరా,మోడల్స్

**జూబ్లీహిల్స్,జులై15(ప్రజాజ్యోతి) :** చేనేత కార్మికుల నుండి తాజాగా సేకరించిన ఉత్పత్తుల ప్రదర్శనకు బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ వారి ఆధ్వర్యంలో సిల్క్ ఆఫ్ ఇండియా




ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సిల్క్ ఆఫ్ ఇండియా బై క్లాసిక్ మిసెస్ ఇండియా రత్న మెహెరా హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో ఏర్పాటు చేసిన సిల్క్ ఆఫ్ ఇండియా ఎగ్జిబిషన్ అధికారిక పోస్టర్‌ను ఆర్గనైజర్ సోమనాథ్, అభిజిత్ మోడల్స్‌తో కలిసి రత్న మెహెరా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈరోజు సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొనడం చాలా గౌరవంగా ఆనందంగా ఉందన్నారు. మన దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన,విశిష్టమైన చరిత్ర ఉందని, మన సాంస్కృతిక వస్త్రాలలో చేనేత ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, మన నేతన్నలు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం, వారి అంకితభావాన్ని చెబుతుందని, తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఈ ఎగ్జిబిషన్ ఒక నిదర్శనం అని రత్న మెహెరా అన్నారు. అనంతరం సోమనాథ్ మాట్లాడుతూ..బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యంలో సిల్క్ ఆఫ్ ఇండియా ఎగ్జిబిషన్ ఈ ప్రాంతంలోని 50కిపైగా మాస్టర్ వీవర్స్ నుండి చేతితో నేసిన వస్త్రాలు,సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడిందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఎగ్జిబిషన్ ను శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య నిగమాగమం వేదికగా జులై 19నుండి 25వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.బనారస్ చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు మొదలైనవి ఎగ్జిబిషన్ లో అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఫెలిక్స్ ఇండస్ట్రీస్‌తో శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ ఒప్పందం

## - పునరుత్పాదక శక్తిని పెంపొందించేలా సంతకం

**బంజారాహిల్స్,జులై15(ప్రజాజ్యోతి) :** ఫైనాన్షియల్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్, ఫెలిక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఫెలిక్స్) మధ్య ఇదివరకే కుదిరిన ఒప్పందాలను కొనసాగింపుగా మరోసారి సంతకం చేయడం జరిగిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ తాజా ఒప్పందం ద్వారా, పునరుత్పాదక శక్తి, స్వచ్ఛమైన నీరు, నీటి రీసైకిల్ సంబంధిత ప్రాజెక్ట్ కోసం ఆర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్‌తో ఫెలిక్స్ సేకరించిన ఆర్డర్ కోసం ప్లాంట్ ఇన్‌స్టాలేషన్ మూలధన పని కోసం ఫెలిక్స్ దాదాపు రూ. 50 మిలియన్ల నిధులు రెండు దశల్లో పునరుత్పాదక ఇంధనం, నీటి విభాగంలో వారికి ఆర్థిక సహాయాన్ని అందించే లక్ష్యంతో, సుస్థిరతను పెంపొందించడానికి ఫెలిక్స్‌కు ఆర్థిక సహాయాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధనం, సుస్థిరత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఒప్పంద పత్రంపై సంతకం చేయడం జరిగిందని కంపెనీ ముందుగా ప్రకటించిందని పేర్కొన్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**కాల్వల్లో మురుగు నీళ్లు లేకుండా చూడాలి**
**వర్షాకాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**ఎమ్మెల్యే వంశీకృష్ణ**
**మున్సిపల్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం**

నాగర్ కర్నూల్ జులై 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

వర్షాకాల నేపథ్యంలో అచ్చంపేట పట్టణంలో విష జ్వరాలు ప్రబలకుండా మున్సిపల్ శాఖ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య



సమావేశానికి అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో విద్యుత్ త్రాగు నీళ్ల సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో ప్రధాన రహదారిలాలు కాల్వల మురుగునీళ్లు రోడ్లపై పారకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో పట్టణ ప్రజలు తమ ఇండ్ల ఆవాసాలు నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాలని తద్వారా దోమలను నివారించడం ద్వారా డెంగ్యూ మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా నివారించవచ్చని ఆయన వివరించారు. సర్వ సభ్య సమావేశంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. సర్వసభ్య సమావేశంలో కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 10 ని రద్దు చేయాలి

**- జీవో నెంబర్ 10 కి నిరసనగా ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా**
**- కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్వాడీ టీచర్లకు అన్యాయం**
**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల జూలై 15(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 10ని ఎత్తివేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 10 కి వ్యతిరేకంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి పాల్గొని వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు తీవ్ర అన్యాయం చేస్తూ జీవో నెంబర్ 10 తీసుకువచ్చారని అన్నారు. తక్కువ వేతనాలు చెల్లించి ప్రతి ఇంటికి అంగన్వాడీలను పంపాలని చూస్తుంది అన్నారు. జీవో నెంబర్ 10 నీ రద్దు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు,హెల్పర్లకు లక్ష రూపాయలు ఇచ్చే విధంగా కొత్త జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. చివరి నెల జీతం లో సగం జీతం పెన్షన్ గా ఐసిడిఎస్ నుండి ఇవ్వాలన్నారు. వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇస్తానన్న 18 వేల రూపాయల వేతనం వెంటనే ఇవ్వాలన్నారు. సమ్మె కాలంలోని హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఉమా రాణి, సుజాత, చంద్రకళ, యాదమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.




# లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరం

### – ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలు నివారించాలి
### – బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు

**హైదరాబాద్,జులై15(ప్రజాజ్యోతి) :**

సిగ్నల్ జంప్ ప్రమాదకరమని, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలు నివారించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేనింగ్ ఇంస్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు తెలిపారు. సోమవారం సిటిసి చెల్లాపూర్ పోలీస్ ట్రైనీ విద్యార్థులకు, వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని గుర్తుచేశారు. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5000 వరకు జరిమానాతో పాటు 3నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలి నొక్కి చెప్పారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పుడు ప్రమాదకరమే అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమములో



సుమారు 300 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులు, ప్రిన్సిపాల్ అదనపు డిసిపి బి కిష్టయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎసిపి ప్రసన్న లక్ష్మి, ఆర్ఐ ఎం అచ్యుతరావు, ఆర్ఎస్ఐ దేవేందర్ రెడ్డి, జి శరవాణి సీటీసీ చెల్లాపూర్ వారి సిబ్బంది పాల్గొన్నారు

## రైతుల పంట పొలాలను సందర్శించిన, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జులై 15( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

సోమవారం నాగర్ కర్నూల్ మండలం పరిధిలోని దేశిఇటిక్యాల గ్రామ



పరిధిలో ఉన్న పంట పొలాల్లో వేసిన పత్తి, వరి పంటల సాగు చేస్తున్నా రైతులు నాగయ్య, రాములు, శేఖర్ రెడ్డిలతో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడి పంటలను పరిశీలించారు.

రైతులకు ఎన్ని ఎకరాల పొలంలో ఏ పంటలను సాగు చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పంటలకు కావలసిన సాగునీటి సరఫరా, ఎరువులు, విత్తనాల పేర్ల వివరాలను కనుక్కున్నారు.గ్రామంలో మండలంలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

### అగ్రో గ్రోమోర్ విత్తనాల దుకాణాలను అకస్మిక తనిఖీ

నాగర్కర్నూల్ పట్టణంలోని శ్రీనివాస, ఆగ్రో గ్రోమోర్ విత్తనాల దుకాణాలను



కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విత్తనాల, యూరియా స్టాక్ రిజిస్టర్లను రైతుల వారిగా విక్రయించిన విత్తనాలు యూరియా రిజిస్టర్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.జిల్లాలో ఎక్కువగా వినియోగించే యూకే పత్తి రకం విత్తనాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ డివిజనల్ వ్యవసాయ అధికారి రమేష్ బాబు, నాగర్ కర్నూల్ మండల వ్యవసాయ అధికారి నర్మద కలెక్టర్ వెంట ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు...

బాణాసంచా పేలుళ్లు...డప్పుల మోతలు... కార్యకర్తల నృత్యాలు...

భారీ కేక్ కటింగ్ లు...అన్నదానాలు...ఉచిత వైద్య శిబిరాలు...మొక్కలు నాటిన కార్యకర్తలు, అభిమానులు...

**కూకట్ పల్లి, జులై 15 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రమేష్ పుట్టినరోజు వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి భారీ కేక్స్ కట్ చేశారు. వేల మంది కార్యకర్తలకు ఇక్కడ అన్నదానం నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీలో నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విద్యుత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రమ్య గ్రౌండ్ వద్ద బచ్చు రాజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. బచ్చు మల్లి, శివచౌదరి, బాబ్జి ఆధ్వర్యంలో కేపీ హెచ్ బి బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీష్ గౌడ్, నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, లక్ష్మయ్య మాజీ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు హాజరై బండి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రేష్మ, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సంజీవరావు, మేకల మైకల్, ఫణీంద్ర కుమార్, దిండి అరవింద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రజితమ్మ, జోజమ్మ, సంధ్యా, యమునా, ప్రసాద్, శివ కుమార్ చౌదరి పిడికిలి గోపాల్ చౌదరి, బొచ్చు మళ్ళీ, బాబ్జి కుమార్, రాజు ముదిరాజ్, లుంగీ రాజు, శేషగిరిరావు, సుందరి పద్మ, రేణుక, సూరిబాబు, అబ్దుల్ బాకీ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, అప్పారావు ,రంగస్వామి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.





## లాల్ పహాడ్ చౌరస్తా నుండి కంకల్ మధ్య రోడ్డుకు మహార్దశ

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" రూ. 14.70 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నందిగామ, జూలై 15(ప్రజాజ్యోతి)

ప్రాంతాల మధ్య రాకపోకలను సులభతరం చేసే విధంగా మెరుగైన రవాణా సౌకర్యాన్ని రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని చౌదరిగుడా మండలం లాల్ పహాడ్ చౌరస్తా నుండి కంకల్ వరకు 14 కోట్ల 70 లక్షల రూపాయల





నిధులతో నిర్మిస్తున్న నూతన బిటి రోడ్డును ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు నిర్మాణ పనులకు పూజలు నిర్వహించి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. పదిన్నర కిలోమీటర్ల పొడవున 14 కోట్ల 70 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రభుత్వం చేపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నియోజకవర్గంలో అనేక ముఖ్యమైన రహదారులను బిటి రోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని రోడ్లకు మహర్దశ కల్పిస్తున్నామని అన్నారు. విడతలవారీగా అన్ని గ్రామాలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని రానున్న ఐదేళ్లలో అన్ని గ్రామాలకు నాణ్యమైన రోడ్లు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యేను శాలువా పూలమాలలు బొకేలతో సన్మానించారు.

## జహీరాబాద్ పార్లమెంట్ సురేష్ షెట్కర్ నీ కలిసిన అంగన్వాడీ టీచర్లు

కల్హేర్.నారాయణఖేడ్. లిలి15 జూలై. ప్రజాజ్యోతి

జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ను నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలతో సన్మానం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందడంతో అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేశ్ షెట్కార్ తదితర నాయకులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం నా బాధ్యత: ఎమ్మెల్యే

### ఓబులాపురం,రాయికోడు గ్రామాలకు నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** ఎన్నికల ముందు మఖ్తల్ నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం నా బాధ్యత అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.



సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలం ఓబులాపురం,పగిడి మర్రి, గ్రామాలకు నూతన ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మఖ్తల్ బస్టాండ్ నుండి ఓబులాపురం,పగిడిమర్రి గ్రామాల మీదుగా నారాయణపేటకు చేరుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. గత కొంతకాలంగా ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ఈ గ్రామాల విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు నెలకొన్న దృష్ట్యా ఈ బస్సును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లి, యాంకి,రాయికోడు గ్రామాలకు నూతన బస్సును ప్రారంభించి గ్రామాల ప్రజలు,కార్యకర్తల కోరిక మేరకు కొంత దూరం ఆయన ఆర్టీసీ బస్సులు నడిపి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గతంలో ఈ గ్రామాల మీదుగా నడుస్తున్న బస్సులు



రద్దయాయని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఈ గ్రామాల ప్రజలు, విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకురావడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నేడు ఈ గ్రామాలకు బస్సును ప్రారంభించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. ఇదే కాకుండా మొక్కలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన బాధ్యతని ఆయన అన్నారు. అనంతరం ప్రజలను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చే బస్సు డ్రైవర్, కండక్టర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజు

**నందిగామ, జూలై 15(ప్రజాజ్యోతి)**

గత ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్ కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు షాద్నగర్ ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిలో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారిని కలిసి 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశారు. ది.4.10.2023 న అంగన్వాడీ జెఎసి రాష్ట్ర నాయకత్వంతో ఆనాటి ఆర్థిక శాఖా మంత్రి హరీశ్రవు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ గార్లతో చర్చలు జరిగాయి. సిఐటియు జిల్లా అధ్యక్షులు




ఎన్ రాజు అన్నారు హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంగన్వాడీ టీచర్లకు రూ. 2లక్షలు, హెల్పర్స్కు రూ.1 లక్ష ఆసరా పెన్షన్ చెల్లిస్తామని, 65 సం ||లలోపు రిటైరైన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు విఆర్ఎస్ వర్తింప జేస్తామని, తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సిలో ప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన 5% ఐఆర్ను అంగన్వాడీ నువ్వే చెప్పే టీచర్స్, హెల్పర్స్కు వర్తింపజేస్తామని, సమ్మెకాలపు వేతనాలు చెల్లిస్తామని, ప్రమాద బీమా 2 లక్షలు చెల్లిస్తామని, టిఎ, డిఎ లు, మే నెల సెలవులు, ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చేస్తామని, మిగిలిన సమస్యలపైన అనాటి ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ గారి సమక్షంలో చర్చలు జరిపి పరిష్కరిస్తామని మంత్రులు చెప్పారు. పిఆర్సి ప్రకటించే సందర్భంలో వేతనాలు పెంచుతామని స్పష్టమైన హామీనిచ్చారు. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెను 2023 అక్టోబర్ 4న విరమించారు.

గత ప్రభుత్వంలో మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి మరియు రాష్ట్ర అధికారులకు మా యూనియన్ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చాము. అనేక ఆందోళనా - పోరాటాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాము. పై అంశాల్లో ఇప్పటివరకు మినీ వర్కర్లను మెయిన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాద బీమా అమలు చేస్తామని చెప్పింది. ఈ రెండు మాత్రమే పరిష్కారం చేసి మిగిలిన అన్ని హామీలను ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది. పైగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కల్గించే పాత జీఓ నెం. 10ని తెచ్చి అతి తక్కువ డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ను రిటైర్మెంట్ పై చేయాలని నిర్ణయించింది. 65 సం ||లు నిండిన వారిని జూలై 1 నుండి విధుల నుండి తొలగించింది. హెల్పర్లకు ఎస్ఎస్ సి విద్యార్హత ప్రకారం ఇచ్చే ప్రమోషన్లను రద్దు చేసింది ఉన్నఫళంగా విద్యార్హతను ఇంటర్గా మార్చింది. దీనివల్ల అనేక సంవత్సరాల నుండి ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న హెల్పర్ల బతుకుల్లో ప్రభుత్వం మట్టికొడుతున్నది. వీటితో



పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను దొంగలుగా చిత్రీకరిస్తూ, అంగన్వాడీ కేంద్రాలలో సిసి కెమేరాలు, బయోమెట్రిక్ విధానం తెస్తానని ప్రభుత్వం చెప్తున్నది. అధికారంలోకి రాకముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చింది. అధికారంలోకి వస్తే రూ.18,000/-లు వేతనాలు పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఇన్ని హామీలను ఇచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పైగా వ్యతిరేక విధానాలు వేగవంతంగా అమలు చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురౌతున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీను నాయక్ సిఐటియు కేశంపేట మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ అంగన్వాడి టీచర్స్ హెల్పర్ ప్రాజెక్టు నాయకులు కే జయమ్మ. ఊర్మిళ .సంగీత .సుజాత మమత. హేమలత. వీణ. అనసూయ .శోభారాణి. జ్యోతి నర్సమ్మ. జయమ్మ .శ్రీదేవి ఇందిరా. ఉమా .రాజ్యలక్ష్మి తులసి .వినోద. సంతోష. భాగ్యలక్ష్మి. అరుణ . తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై మా ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి మీ సమస్య సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.

## శ్రీశైల మల్లికార్జున స్వామికి కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

**కూకట్ పల్లి, జులై 15 (ప్రజా జ్యోతి) :**

బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు పుట్టిన రోజు సందర్భంగా పగుడాల శిరీష బాబురావు దంపతులు కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ఏక వార రుద్రాభిషేకం, స్పర్శ దర్శనం చేసుకొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రావు, ఉమాకాంత్, అశోక్ రెడ్డి, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, సంతు, శ్రవణ్, మన్మద్ రావు, నర్సింగ్ రావు, రవి, లక్ష్మి, శారద, సుభాషిణి, లత, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రచార ఖర్చులకు తన పింఛన్ డబ్బులు అందించిన వడ్డే లక్ష్మమ్మ నివసించే గ్రామం

### బురద రోడ్డుతో జనం బేజారు...

మొయినాబాద్ జులై 15( ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండలం లో యెన్కెపల్లి అనుబంధ గ్రామం మైన జీవన్ గూడ గ్రామంలోని వీధి రోడ్డు పరిస్థితి అధ్వానంగా





తయారైంది. ఆదివారం కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు మెంత్తము చిత్తడిగా మారి ప్రజలు వాహనదారులు ఈ దారి గుండా నడక సాగించడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడి ధ్వంసమైంది. వర్షం పడితే నీరు నిలుస్తుంది. వర్షాకాలం చినుకులు పడితే చాలు ఈ రోడ్డు మొత్తం బురదమయంగా అక్కడక్కడ గుంతలుగా మారడంతో ఇండ్లలోని ప్రజలు. వృద్ధులు. స్కూల్ పిల్లలు. ఈ గ్రామానికి ప్రధాన వీధి గుండా ఉన్న ఈ రోడ్డుపైన నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. ఆ గ్రామానికి చెందిన యువకుడు శ్రీనివాస్ బాధ వ్యక్తం చేశాడు. ఈ దారి గుండా ప్రయాణించాలంటే జంకుతున్నారు. రోడ్డు చిత్తడిగా ఉండడం వావనాలు జారుతూ ఎక్కడ దిగబడతాయని భయపడిపోతున్న గ్రామస్తులు. తమ బాధల్ని కష్టాల పరిస్థితిని అర్థం చేసుకునే వారే కరువైపోయారని. ఇకనైనా తాము పడుతున్న తీవ్ర ఇబ్బందులను అర్థం చేసుకొని. అధికారులు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య రోడ్డు బాగు చేయించాలని వడ్డే శ్రీనివాస్ గ్రామస్తులు కోరుతున్నారు.

## నారాయణఖేడ్ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయ వాది గా సాయిలు నియామకంలిసన్మానించిన తోటి న్యాయవాదులు

**కల్హేర్ /నారాయణఖేడ్ 15 జూలై ( ప్రజా జ్యోతి ):** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాద సాయిలును నియమిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. నియమితులైన సాయిలును నారాయణఖేడ్ కోర్టులో న్యాయవాది అలిగే జీవన్, తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సారెడ్డి, సీనియర్ న్యాయవాదులు మారుతి రెడ్డి, భోజిరెడ్డి, లక్ష్మణరావు, నరసింహారావ పలువురు న్యాయవాదులు ఉన్నారు.



## నాలాల పూడికతీత పనులపై నిర్లక్ష్యం వద్దు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మౌలాలి, జూలై 15, (ప్రజాజ్యోతి):**
వేసవి కాలంలో పూర్తి చేయాల్సిన నాలాల పూడికతీత పనులను , వర్షాలు దంచి కొట్టక ముందే శరవేగంగా పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన దీన్ దయాళ్ నగర్ లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన నాలా పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ నాలాలో గత కొంత కాలంగా పూడిక తీయకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో,



చిన్న పాటి వర్షాలకే మ్యాన్ హోల్స్ ద్వారా మురుగు నీరు రోడ్లపైకి చేరుతుందని స్థానికులు వాపోయారు కాలనీలో వీధులన్ని మురుగు నీరు నిండి అపరిశుభ్రంగా మారుతున్నాయని, భరించలేని దుర్వాసన తో తాము ఇళ్ల లో ఉండలేక పోతున్నామని కాలనీవాసులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమస్య తీవ్రతను తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేసి, ఈ నాలా పూడికతీతకు ఆదేశాలు ఇవ్వడంతో ఎట్టకేలకు ఈ పనులు నేడు ప్రారంభమైనాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు, జీహెచ్ఎంసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఇ మహేష్, ఏఇ మధురిమ, బీఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్, ఉస్మాన్, ఇబ్రహీం, సంతోష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పర్యటన...

వినాయక్ నగర్ డివిజన్ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ లో సోమవారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె, మునిసిపల్ ఏఇ సత్యలక్ష్మితో కలసి ఓపెన్ నాలా పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..నాలాలలో చెత్త



చెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. లేదంటే వర్షాకాలంలో మురుగు నీటి ప్రవాహానికి అడుగు డుగునా అవరోధం ఏర్పడి, పొంగి పొర్లి రోడ్లు పైకి చేరుతుందని ఆమె తెలిపారు. దీంతో ఆయా పరిసరాలన్నీ అపరిశుభ్రతతో దర్శనమిస్తూ,దుర్వాసన,దోమల బెడదతో కాలనీవాసులు ప్రజలు ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పూడికతీత వేగవంతం చేయాలని కార్పొరేటర్, సంబంధిత అధికారులు, సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, వెంకటేష్, కాలనీ వాసులు నర్సింగ్ రావు, శ్రవణ్, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు సాయి సురేష్, శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో పారిశుధ్య కార్మికులను పెంచాలని ఉప కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న టిఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ

**కుత్బుల్లాపూర్ జులై 15(ప్రజా జ్యోతి)**
ప్రజావాణిలో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహ కలిసి బి ర్ స్ నాయకుడుగుబ్బల లక్ష్మీనారాయణ వినతి




పత్రం అందజేయడం జరిగింది. విషయం ఏమనగా పారిశుద్ధ్య కార్మికులు ఎస్ఆర్ నాయక్ నగర్ లో గత 14 సంవత్సరాలుగా చాలా తక్కువ సంఖ్యలో ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారు. కానీ 45 ఎకరాల విస్తీర్ణం ఉన్న కాలనీలో కేవలం ముగ్గురంటే ముగ్గురు పనిచేయటం ఎక్కడి వేసిన చెత్త అక్కడే ఉంటుంది . దీంతో కాలనీలో చెత్తాచెదారం భారీగా పెరిగిపోతుంది. వర్షాకాలం రావడంతో మరింత జబ్బులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు చొరవ చూపించి రెండు గ్రూపులను (14 మందిని) ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో ఉప కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 14 సంవత్సరాల నుంచి నివసించే ప్రజలు పెరిగిపోయిన ముగ్గురు తోనే పని చేయిస్తూ కాలయాపన చేస్తున్నారు అని గుబ్బల లక్ష్మీనారాయణ అన్నారు.ఎస్సార్ నాయక్ నగర్ నుంచి అపురూప కాలనీ జనప్రియ అపార్ట్మెంట్స్ మోడీ అపార్ట్మెంట్స్ రామ్ రెడ్డి నగర్ లకు కేవలం ప్రతిరోజు 8 మంది పనిచేస్తున్నారు ఏరియా పెద్దది కావడంతో యొక్క కార్మికులు సరిపోవడం లేదు ప్రతి కాలనీకు రెండు గ్రూపులు ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి త్వరలో కార్మికులను పెంచే ఆలోచన చేయాలని గుబ్బల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.

అలాగే ఎంటమాలజి సిబ్బంది సరిగా పనిచేయడం లేదని వారు సరిగా పనిచేయకపోవడంతో దోమలు బెడద తీవ్రమవుతుందని నామమాత్రంగానే పనిచేస్తున్నారని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు కోరడం జరిగింది.

ఉప కమిషనర్ నరసింహ వైద్యాధికారి భార్గవ్ స్పందిస్తూ ప్రస్తుతం ఉన్న కార్మికులతో పనిచేయించి ఇబ్బంది లేకుండా చేస్తానని కార్మికులను పెంచే విషయం పై అధికారులకు తెలియజేసి పెంచడానికి కృషి చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.

అలాగే కమిషనర్ నరసింహ ఎంటమాలజీ అధికారి ఉమారాణిని పిలిచి ఎస్సార్ నాయక్ నగర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కే .వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓబిసి ప్రధాన కార్యదర్శిగా పొలమోని రామలింగం

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

యాచారం, జూలై 15 (ప్రజాజ్యోతి): మాల్ గ్రామానికి చెందిన పొలమోని రామలింగం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఓబిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సోమవారం తన నివాసంలో ఓబీసీ చైర్మన్ సుబ్బారు పాండు ఆధ్వర్యంలో రామలింగంకు నియామక పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలంతా లబ్ధి పొందేలా నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారందరినీ కాంగ్రెస్ పార్టీ గౌరవించి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. అనంతరం పొలమోని రామలింగం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పార్టీ మరింత అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకు జిల్లా మండలం నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గులాం అక్బర్, మండల అధ్యక్షులు మస్కు నర్సింహా, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంతారంలో మైనింగ్ వద్దు

నేల కాలుష్యంతో కలరా, టైఫాయిడ్ లాంటి వ్యాధులతో గ్రామస్తులకు ప్రమాదం.

ఏ.ఐ.కే.ఎం.ఎస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. మహేందర్.

**చేవెళ్ల జులై 15(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండలం అంతారం గ్రామం సర్వే నెంబర్ 185 లో చేస్తున్న మైనింగ్ ఆపాలని చేవెళ్ల ఆర్డిఓ సాయిరాంకి అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. మహేందర్ బి. మల్లేష్ మాట్లాడుతూ..100



ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గుట్టను ఇప్పటికే నేలమట్టం చేయడమే కాకుండా లోతు ఎక్కువగా తవ్వడంతో ఆ ప్రాంతం చెరువును తలపిస్తుందన్నారు. ఎక్కువ లోతు మైనింగ్ చేయడం వల్ల అప్రాంతంలో నీరు సహజత్వాన్ని కోల్పోయాయన్నారు. మైనింగ్ చేసిన ప్రాంతం కావడంతో కర్భన రసాయనాలు కలిగిన నీరు నిలిచి ఈ ప్రాంతం విషతుల్యంగా మారిందన్నారు. దీనివల్ల నేల కాలుష్యం ఏర్పడి భవిష్యత్తులో అంతారం గ్రామ ప్రజల ఆరోగ్యం క్షీణించి గ్రామస్తుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రసాయనాల వాళ్ళ మృతిక స్వభావం కోల్పోవడం వల్ల వృక్ష సంపదకు ముప్పు వాటిల్లిందన్నారు. నేలలోని విషపురితమైన సూక్ష్మజీవుల వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. మైనింగ్ అనుమతులు రద్దుచేయాలన్నారు. లేదా అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏ.ఐ.కే.ఎం.ఎస్ ) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, పిడిఎస్ యు నాయకులు రాజేష్ తదితరులు ఉన్నారు.

## పొదుపు మహిళా సమాఖ్యలకు గౌరవ వేతనం ఇవ్వాలి...

సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్...

**కూకట్ పల్లి, జులై 15 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ మండల పరిధిలోని చెరబండరాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన పొదుపు మహిళ సమాఖ్య లీడర్ల సమావేశంలో సీఐటీయూ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య లీడర్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20సం.గా పొదుపు సంఘాలు పెడుతూ వడ్డీలను వసూళ్లు చేసి జీహెచ్ఎంసి ఇస్తున్నారు. ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. 20 సం. నుండి రూపాయి లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు. ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మాకు గౌరవ వేతనాలు ఇస్తారని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు నిరాశాలుగానే మిగిలాయని, మా శ్రమను గుర్తించి తక్షణమే మాకు గౌరవ వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకురాలు ఏ. విజయ మహిళ సమాఖ్య లీడర్ లు గణిక , దేవి, సంతోషి , స్వరూప , లావణ్య,ఆనంతలప్ష్మీ, సరస్వతి, యోగేశ్వరీ, భాగ్యలక్ష్మి, లత, మధులత, కవిత,అన్నపూర్ణ, బిబి ఎస్కె, వెంకటేశ్వరి,శ్రీదేవి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ కరవు

యథేచ్ఛగా అక్రమ దందా.. అధికారుల ఎదుటే అక్రమ నిర్మాణం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజా జ్యోతి జూలై 15:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో జోరుగా అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్




అధికారులు నాగారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ది అండర్ ట్రీ రెస్టారెంట్ పక్కన రాంపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు లో అక్రమంగా షెడ్ నిర్మాణాలు చేస్తున్న నిద్రమత్తులో నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం. నాగారం మున్సిపల్ లో పేదలకు ఓ న్యాయం.. బడా నాయకులకు మరో న్యాయం..? పేదల నిర్మాణాలపై చూపే నిబద్ధత మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం పెద్దల అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలను అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం. నాగారం మున్సిపల్ పట్టణంలో రాంపల్లి వెళ్లే మెయిన్ రోడ్ లో అక్రమ్ షెడ్ నిర్మాణం పై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం. తెలంగాణ ప్రభుత్వం నిబంధనలకు తూట్లు పొడుస్తూ మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానిక ప్రజలు, స్థానిక ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తునన్నారు. కమిషనర్ వివరణ: గత నాలుగు నెలలుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ ను వివరణ కోరగా చేస్తాను. చూస్తా.. నేను పోయి కుల్చలా అని అంటున్నాడు. అంటూ నోటీసుల పేరుతో అక్రమదారులకు వంతపాడుతూ మీ పనులు మీరు చేసుకోండి అంటూ. అందినకాడికి దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తన విధులను నిర్వర్తించడం ఎంతవరకు సమంజసమని స్థానిక ప్రజలు నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# నడకతో సంపూర్ణ ఆరోగ్యం

.అలవాటుగా మార్చుకోవాలి.. శరీరక జీవనక్రియల్లో వేగం పెరుగుతుంది

.ఉదయపు వేళనడక ఆరోగ్యానికి మంచిది

(ప్రజా జ్యోతి జూలై15/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధిలోని పూర్వం రోజుల్లో ప్రజలు వ్యవసాయ పొలాలు ఇతర గ్రామాలకు వెళ్లాలంటే నడుస్తూనే గమ్యాలను చేరుకునేవారు. నిత్యం నడవడంతో శరీరకంగా,మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు.కాగా రవాణా సాధనాలు అందుబాటులోకి రావడంతో ప్రజలు నెమ్మదిగా నడకను తగ్గించారు. సైకిల్, బైకులు, కారులు ఇతర రావాణా సాధనాలు వినియోగం గమనియంగా పెరిగింది. సైకిల్ తప్ప మిగతావన్నీ ఇందనంతో నడిచే సాధనాలు. మానవుడి నిజ జీవితంలో రవాణా సాధనాలు అవసరంగా మారాయి. ప్రస్తుతం ఎక్కడికి పోవాలన్నా వాహనాలపై ఆధారపడడంతో శరీరకంగా శ్రమ తగ్గి రోగాల బారిన పడుతున్నారు. సంకేతీక జీవనంలో మానవుడు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఆహార అలవాట్లు,జీవన విధానం,సాంకేతిక సాధనాలతో దైనందిన జీవితంలో శరీరకంగా శ్రమ తగ్గింది. ఇప్పుడుప్పుడే ప్రజల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. యోగా, వ్యాయాయం,ఇతర పద్ధతులను పాటిస్తూ ఆరోగ్యానికి కాపాడుతున్నారు.నడకను నమ్ముకుంటే సంపూర్ణ ఆరోగ్యం దక్కినట్లే,నడక ప్రారంభిస్తే ఆరోగ్యంతో పాటు రోగాలు దరి చేరవు. నడక,వాకింగ్,అవసరం, దాని ప్రాముఖ్యత తెలుసుకోవడంతో చాలామంది ఉదయం పూట నడుస్తున్నారు. ప్రతిరోజు కనీసం30 నిమిషాల పాటు నడవాలని వైద్యులు సూచిస్తున్నారు.పాదరక్షలు లేకుండా మట్టిని రోడ్డు, ఇసుక దిబ్బలు,గడ్డి మైదానంలో నడిచే చాలా మంచిది.నడకతో శరీరకంగా శ్రమ పెరిగింది, జీవన క్రియలో వేగం పెరిగి ఆరోగ్యంగా ఉండవచ్చు. ప్రతిరోజు ఉదయపు వేల క్రమం తప్పకుండా నడవడం మంచిది. బరువు తగ్గాలనే ఆలోచనతో నడకను ప్రారంభించొద్దు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధారణ స్థాయిలో నడవడం ఉత్తమం.

**నడకతో కలిగే ప్రయోజనాలు**
మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. దేహదారుడాయాన్ని పెంపొందిస్తుంది. జీర్ణశక్తి ప్రక్రియ మెరుగుపరచడం తో పాటు మలబద్ధకం నివారించి,మధుమోహం, గుండె సంబంధ వ్యాధులు రానివ్వదు. కీళ్ల, నొప్పులు , వెన్నునొప్పి తగ్గుతుంది. అధిక, బరువు, కోలేస్ట్రా ల్ ను తగ్గిస్తుంది. క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. ఉదయం పూట నడిస్తే జ్ఞాపకశక్తి పెరిగి, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఉదయం వేళ స్వేచ్ఛమైన ప్రాణవాయువు ఆక్సిజన్ తీసుకోవడంతో శరీరం కణాలు ఉత్తేజీతం చెందుతాయి. రాత్రి భోజనం చేసిన తర్వాత కనీసం 10 నిమిషాల పాటు నడిస్తే గుండెపోటు సమస్యలు తగ్గడంతోపాటు కడుపు ఉబ్బరం,ఎసిడిటీ సమస్యలు రావు. శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. శ్వాస సంబంధిత వ్యాధులు, నొప్పులు తగ్గుతాయి, ఎముకలో కాలుష్యం స్థాయి పెరిగి గట్టిపడుతాయి.



**నడకతోనే ఆరోగ్యం ఆర్ఎంపిక రైతులు**
నడిచితే దూరం ఉన్న నడక లేక ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడికి వెళ్ళిన బైక్ పైనే వెళ్లేవాడిని. కొన్నిసార్లు నడవాలని ప్రయత్నిస్తే నడవలేక పోయాను. సమయం దొరికేది కాదు. దీంతో ఆరోగ్యంపై దృష్టి పెట్టాను. ముందుగా నడక తర్వాత వ్యాయామం ఎంచుకున్న. స్నేహితులు సలహాతో మొదటిరోజు 10 నిమిషాలు, రెండో రోజు 20 నిమిషాల నడక ప్రారంభించింది, ప్రస్తుతం గంటసేపు నడుస్తున్నాను. నడకతో నాతో పాటు నలుగురిని నడకకు తీసుకెళ్తున్నాను.

**వాకింగ్ అలవాటు మారాలి ప్రముఖ వైద్యుల బంధం తిరుపతి రెడ్డి**
మొదట్లో నడకను ఇబ్బందిగానే ప్రారంభించాను. క్రమంగా నడకను అలవాటుగా మార్చుకున్న . ప్రతిరోజు ఉదయం 5 అయ్యిందంటే చాలు స్నేహితులకు ఫోను చేసి గ్రౌండ్ కు రామని చెప్పుతాను. రోజువారి జీవితంలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. సమస్యలతో ఏర్పడిన తీవ్ర మానసిక ఒత్తిడికి మంచి ఔషధం నడక. ఉదయం వేళ ప్రశాంతమైన వాతావరణంలో నడక మంచి అనుభూతిని ఇస్తుంది. ప్రతిరోజు ఉదయం వేళ గ్రౌండ్ కు వచ్చి నడుస్తుండడం అలవాటుగా మారాలి.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**శామీర్ పేట్, జులై 15 (ప్రజాజ్యోతి)**
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. సోమవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో వనమహోత్సవ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా వన మహోత్సవ కార్యక్రమం చేపట్టారని, ఈ వన మహోత్సవంలో ప్రతి వార్డులో మొక్కలు నాటేందుకు ఇంటింటికీ 6 మొక్కల పంపిణీ చేయాలని తీర్మానించారు.

సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ ప్రబలకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు, జాగ్రత్తలపై శానిటేషన్ విభాగము, హెల్త్ డిపార్టుమెంట్, ఆర్ పీ లకు తగు ఆదేశాలు జారీ చేశారు.

మున్సిపల్ పరిధిలో ని ప్రతి వార్డులో అన్ని విభాగాలతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో శానిటేషన్, మెప్మా ఆర్పీ(ఎం ఈ పి ఎం ఎ, ఆర్ పి) లతో ప్రతి ఆదివారం పది గంటలు పది నిమిషాలకు (పి పి పి) కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులలో హెల్త్ డిపార్టుమెంట్, శానిటేషన్, మెప్మా ఆర్ పి లతో ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రై డే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కల్లెక్టర్లు, జవాన్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు**
**ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే**
**ఆధారమైన దారం గురువు**
**జీవితంలో కొన్ని కోట్లు సంపాదించిన కలగని ఆనందం**
**మంచి స్నేహం స్కూల్లో బాల్య వయసులో లభిస్తుంది**

**మొయినాబాద్ జులై 15 (ప్రజా జ్యోతి)**
ఎక్కడో పుట్టి . ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మొయినాబాద్ మండల్ హిమాయత్ నగర్ జడ్పీ హైస్కూల్ 2008-2009 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 40 మంది ఒకే వేదికపైకి చేరుకొని దాదాపు 14






సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మొయినాబాద్ మండల కేంద్రంలోని అజీజ్ నగర్ అల్లం శ్రీనివాస్ రెడ్డి ఫంక్షన్ హాల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా అప్పటి ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు సార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాజు బాబు మాట్లాడుతూ.... ఇక్కడున్న అందరూ గుర్తుపెట్టుకోవాల్సిన విషయం. ఎంత సంతోషంగా ఉన్నామా లేదా అని జీవితంలో ఆ ఒక్కటి చాలా చాలా అవసరం. సంతోషంగా మనం ఉ ండలేకపోతే ఎంత ఆస్తి అంతస్తులు ఉన్న సంతృప్తిగా సంతోషంగా ఉండలేము. ఇటువంటి సమావేశంలో మనము మనస్ఫూర్తిగా సంతోషంగా నవ్వగలం. సహజంగా నవ్వలేని స్థితి నుండి ఆర్టిఫిషియల్ గా నవ్వే స్థితి కి మనిషికి రకరకాల రోగాల వల్ల. నవ్వలేకపోతున్నారు. నవ్వుతూ బ్రతకాలి.ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న క్రమశిక్షణతో మెలుగుతూ సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటున్న శిష్యులలో అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. చిన్నపాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ. 14 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు శ్రీనివాస్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉ దయం నుంచి రాత్రి వరకు ఉత్సాహంగా ఉల్లాసంగా. సందడిగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు. కిష్టయ్య సార్. కృష్ణారెడ్డి సార్. అంజయ్య సార్. కళావతి టీచర్. పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసి విజయవంతంగా నిర్వహించిన. నరసింహ. సునీల్ . పూర్వ విద్యార్థులు. తోటి స్నేహితులు అభినందించారు. మోతుపల్లి సునీల్. ప్రశాంత్ యాదవ్. శివ. మహేష్ యాదవ్. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**శామీర్ పేట్, జులై 15 (ప్రజాజ్యోతి)**



గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన జీనంవ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట మండలం తుర్కపల్లి పరిధిలోని చెక్పోస్ట్ వద్ద ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు 100 నెంబర్ కు సమాచారం వచ్చింది. వెంటనే తుర్కపల్లి జీనం వ్యాలీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారించగా గుర్తు తెలియని మగ వ్యక్తి, సుమారు వయస్సు 55 నుంచి 60 సంవత్సరాలు ఉంటాయని చెప్పారు. గుర్తు తెలియని వాహనము ఢీకొని వెళ్లగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు జీనంవ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బెల్ట్' జోరు.. పల్లెల్లో 'హోరు'

### పొన్నాల్ లో బెల్ట్ షాపుల పై మహిళల ఆగ్రహం
### కోడి కూతకు ముందే కిక్కు
### పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు
### చోద్యం చూస్తున్న అధికారులు

**శామీర్ పేట్, జూలై 15,(ప్రజాజ్యోతి)**
మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో సామాన్యులు పొద్దంతా పని చేసి



సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో బెల్టు షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది. ఈ దందా దర్జాగా సాగుతోంది. లైసెన్స్ పొందిన మద్యం షాపులో కాకుండా బయట ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయించరాదని ఆదేశాలున్నాయి. అయినా ఆ నిబంధనలు నిర్వాహకులు పాటించడం లేదు. దీంతో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో బెల్టు షాపులు అందుబాటులో ఉండడంతో పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన కూలి డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు. సంపాదన మద్యానికి ఖర్చు చేస్తుండడంతో వారి కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. మద్యానికి బానిసలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయాన్నే బెల్టు షాపులకు చేరుకొని ఉద్దెర పెట్టి అప్పుల పాలవుతున్నారు. సోమవారం శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలో బెల్ట్ షాపుల పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో 10కి పైగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడిపిస్తున్నారని, వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులు నడపడం వల్ల గ్రామంలోని ప్రజలు మద్యం సేవించి ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని, ఇంట్లో గొడవలకు కూడా దిగుతున్నారని వాపోయారు. చిన్న పెద్ద తేడా లేకుండా మద్యం సేవిస్తూ మద్యం బాటిల్లు, గ్లాసులు తమ ఇంటి పై పడేస్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి పొన్నాల గ్రామంలో బెల్ట్ షాపులు నడుపుతున్న వారి పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**పేరుకే కిరాణం.. అమ్మేది మద్యమే...**
అనేక మంది పేరుకు కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. గ్రామాల్లో రాత్రయితే అక్కడ పండుగ వాతావరణంలా కనపడుతూ, చుట్టు పక్కల ఉన్న కాలనీ వాసులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంకా గ్రామం లోపలికి వెళ్తే కిరాణ దుకాణాల్లో, సొంత ఇళ్లల్లో పెద్ద పెద్ద ఫ్రిడ్జ్‌లు పెట్టుకొని మరీ విక్రయిస్తుండడం కనిపిస్తాయి.
మద్యం మత్తులో అక్కడే ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు అరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇంచుమించూ మండలంలోని ప్రతి గ్రామంలో మద్యం దుకాణాలు వెలిసి ఊరంతా ఏరులై పారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక్కడ యువత పూర్తిగా మద్యం మత్తులో బానిసలై బంగారు భవిష్యత్తుని కోల్పోతున్నారని యువతే నేటి ప్రపంచానికి పునాది అనే పదానికి పూర్తిగా విరుద్ధంగా యువత మద్యం మత్తులో ఊగుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా బెల్ట్ షాపులు మాత్రం మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడేలా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారన్నారు.



**కోడి కూతకు ముందే కిక్కు**
మండలంలో కోడి కూత కూయక ముందే బెల్ట్ షాపులు తెరుచుకుంటున్నాయి. ఆ సమయంలో మద్యం ధరలకు రెక్కలు వస్తాయని అంటున్నారు. మందుబాబుల అవసరాన్ని బట్టి ఇష్టానుసారంగా అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారు. దీంతో మద్యానికి బానిసలైన కూలీలు తెల్లవారు జామునే మద్యం కొనుగోలు చేసి తాగడంతో ఆరోగ్యంతో పాటు డబ్బూ పోగొట్టుకుంటున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ**
సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పుట్టుకొస్తుండడంతో, అధిక ధరల దోపిడీ సాగుతోందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. తెల్లవారుజాము నుంచే మద్యం లభిస్తుండడంతో కూలీనాలీ చేసుకునే మందు బాబులు మందు తాగేసి పనులకు వెళ్లడం లేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. బెల్ట్ షాపుల పై అధికార యంత్రాంగం నిఘా పెట్టి కట్టడి చేయాలనీ స్థానికులు కోరుతున్నారు.

# మెదడువాపు వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్

### వ్యాధి నుండి పిల్లలను రక్షించండి

**చేవెళ్ల జూలై 15(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9-15 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులందరికి మెదడువాపు వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ వేయాలని వైద్యాధికారి రఘుబాబు అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంఈఓ సయ్యద్ అక్బర్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలూర్ ప్రాథమిక వైద్య అధికారి రఘుబాబు మాట్లాడుతూ... మెదడు వాపు వ్యాధి నుండి పిల్లలను రక్షించడానికి 9 నెలల నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ను తప్పనిసరిగా ఇవ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ఒక పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించబోతున్నారు.రంగారెడ్డి,వికారాబాద్ మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి 9-15 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులందరికీ జూలై 25 నుండి ఆగస్టు 15 లోపు దశల వారీగా ప్రతి విద్యార్థికి ఈ వ్యాక్సిన్ ను రెండుసార్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ వ్యాక్సిన్ గురించి విద్యార్థులందరికీ మరియు తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులు రాకుండా చూడవచ్చని తెలిపారు.కాబట్టి ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయులు నోడల్ ఉపాధ్యాయులుగా ఉంటూ పరిశుభ్రత గురించి విద్యార్థులందరికీ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి విద్యార్థులకు అన్ని జాగ్రత్తలు తెలియజేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సహకారంతో పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవళిక అనూష, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





### అయ్యప్ప ఆలయ నిర్మాణానికి

# 25వేల రూపాయలు అందజేసిన డాక్టర్ రాములు



**బషీరాబాద్ జులై15ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి కోర్విచెడ్ మాజీ సర్పంచ్ స్వర్గీయ చంద్రప్ప అల్లుడు రావులపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ రాములు 25వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ సాయిలు గౌడ్ కు అందజేయడం జరిగింది, ఈ సందర్భంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ డాక్టర్ రాములుకు అయ్యప్ప స్వామి దీవెనలు, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఉల్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రెండు సంవత్సరాలుగా దొరకని పరిష్కారం



**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో క్రమంగా పనులు జరగడం లేని పూడూరు మండలం, నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రయ్య అనే రైతు అతని పేరు పై ఉన్న పొలం తన కుమారుల పేర్ల పైన విరసత్ గురించి రెండు సంవత్సరముల క్రితం మండల కార్యాలయంలో అర్జీ పెట్టుకున్నాడు. అప్పటినుండి అతను రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులకు ఎంత మొరపెట్టుకున్న స్పందించకపోవడం వలన అతను హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ స్టేట్ కార్యదర్శి అయినటువంటి జనగం వెంకటరెడ్డి ని సంప్రదించగా అతడు రెవెన్యూ కార్యాలయానికి వచ్చి తహసిల్దార్ ను, ఆర్ఐ ని అలాగే మండలంలో సిబ్బందిని నిలదీయగా తహసిల్దార్ నాలుగు రోజులలో ఈ యొక్క సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయులు లేక పాఠశాలకు తాళం



**కోడంగల్ జులై 15 ప్రజా జ్యోతి న్యూస్** కోడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల పాతా కోడంగల్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు గత ఐదు రోజుల క్రితం బదిలీపై వెళ్లిపోయారు వారి స్థానంలో కొత్తగా ఉపాధ్యాయులు రాకపోవడంతో పాఠశాలకు తాళం వేసి ఉంచాడంతో విద్యార్థులు పాఠశాలకు రావడం పాఠశాల తాళం వేసి ఉండడంతో తిరిగి వెళ్లిపోవడం జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాత కోడంగల్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నూతన షాది ఖానా నిర్మించాలి

- ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బి గుల్షన్
- ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో





**కొడంగల్ జులై 15 ప్రజా జ్యోతి న్యూస్ ::** కోడంగల్ లోని షాదీఖానా భవనం శిథిలావస్థకు చేరిందని నూతన భవనం నిర్మించాలని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ బి గుల్షన్ అన్నారు. కోడంగల్ లోని షాదీ ఖానా భవనం ముందు తాండూరు రోడ్డులో ఎంఐఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడంతో పోలీసులు కలగజేసుకుని రాస్తారోకో విరమించాలని కోరడంతో రాస్తారోకో విరమించి ర్యాలీగా బయలుదేరి కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి మెమోరండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎన్నికల హామీగానే షాదిఖాన భవనం మిగిలిందని ఎన్ని ప్రభుత్వాలు మారినా శిథిలావస్థకు చేరిన షాది ఖానా నిర్మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చిన నిర్మాణం మాత్రం జరగడం లేదన్నారు, మైనార్టీల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని షాది ఖానా నిర్మాణానికి కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుస్సేన్, షేక్ రోమన్, ఎండీ.మూర్తజా, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజర్, ఎండీ.ఆబీద్, షేక్ అహ్మద్, ఎండీ.షన్వాజ్, ఎండీ.అమీర్, ఎండీ.రావుఫ్, ఎండీ.హాస్మత్ ఖాన్, ఎండీ.ఏజాజ్, ఎండీ.ముబీన్, ఎండీ.రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్వాడి టీచర్లు

- రిటర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలి
- అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- రిటైర్ అయిన అంగన్వాడి టీచర్లకు శాలువా దండలతో సరిపెట్టుకోంటున్నారు







**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యునియన్, సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ ఆద్వర్యంలో పరిగి పట్టణములో సోమవారం అంగన్వాడి టీచర్స్ తమ డిమండ్ లను నెరవేర్చాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇంటిని ముట్టడించారు. వర్షానికి సైతం లెక్క చేయకుండ దాదాపు రెండు గంటల పైన ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు కె. నర్సమ్మ మాట్లాడుతూ రిటైర్ అయిన అంగన్వాడి టీచర్ లకు శాలువా దండలతో సరిపెట్టుకోంటున్నారని, 45 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్స్ పది లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించటం తోపాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని అన్నారు. కనీస వేతనాల జీవో పెన్షన్ సౌకర్యం రిటర్మెంట్ బెనిఫిట్స్ జీవో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షమున అసెంబ్లీ ముట్టడి చేస్తామని అన్నారు. ఆందోళన చేస్తున్నా అంగన్వాడి టీచర్లకు అదుపు చేయడానికి పరిగి పోలీసులు తీవ్ర ప్రయత్నం చేసారు. ఎమ్మెల్యే ఇంటిని ముట్టడి కి ప్రయత్నిస్తుండగా పరిస్థితిని అదుపు చేయడానికి పోలిస్ సిబ్బంది వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# జీవో 10ని రద్దు చేయాలి



**కొడంగల్ జులై 15 ప్రజా జ్యోతి న్యూస్** జీవో 10ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, అంగన్వాడి జిల్లా కార్యదర్శి శశికళ, నారాయణపేట జిల్లా నాయకులు జోషి లు అన్నారు. కోడంగల్ లోని కాడ కార్యాలయం ముందు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు ధర్నా నిర్వహించి కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి మెమోరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 10ని రద్దుచేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు రెండు లక్షలు, హెల్పేర్లకు ఒక లక్షకు పెంచి పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలన్నారు. హెల్పర్లకు పాత పద్ధతిలో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు చెల్లించాలన్నారు, రెండవ పిఆర్సి ప్రకారం ఐదు శాతం ఐ.ఆర్ ను వర్తింప చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రెండవ పిఆర్సి ఫైనల్ చేసేటప్పుడు పే స్కేల్ కనీస వేతనం నిర్ణయించాలన్నారు . సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్. హెల్పర్స్కు గ్రాటిటీ చెల్లించాలన్నారు. మంట్టి ఖర్చులు జీవో 11 సవరించి అంగన్వాడి హెల్పర్లకు కూడా టీచర్లతో సమానంగా 20,000 నిర్ణయించాలన్నారు. ఐసిడిఎస్ లో ఆన్లైన్ యాప్ లన్ని రద్దు చేయాలన్నారు. ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. 2017 నుండి టీఏ. డి ఎ ఇంక్రిమెంట్. ఇన్చార్జి అలవెంచు బకాయిలు మొత్తం చెల్లించాలన్నారు. ఆరోగ్య లక్ష్మి, మెను చార్జీలు పిల్లలకు, 1.15 పైసల నుండి ఐదు రూపాయలకు, గర్భిణీ, బాలింతలకు 2.40 పైసల నుండి పది రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలన్నారు. పిఆర్సి ఏరియర్స్ 2021 జులై అక్టోబర్ నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. పక్క భవనాలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. బిఎల్ఓ డ్యూటీలను రద్దుచేసి ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులను చేయించరాదన్నారు. కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలన్నారు. కారుణ్య నియామకాలు అమలు చేయాలన్నారు. మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి అనేక వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగమ్మ, పద్మ, అనురాధ, సంగీత, కోడంగల్, మద్దూర్, కోస్గి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి సన్మానం



అందోల్ జులై15(ప్రజాజ్యోతి)రాయికోడ్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య గౌడ్ ను సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చేవెళ్ల విట్ఠల్ మరియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, వారిని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్, మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్ మరియు వరం వైస్ చైర్మన్ తుకారం తదితరులు పాల్గొన్నారు.

### షాద్‌నగర్‌లో మంత్రి కోమటి రెడ్డి

## వెంకట్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, జూలై 15(ప్రజాజ్యోతి): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణ రావు వస్తున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో స్వాగతం పలికారు. సోమవారం ఉదయం పారడైస్ హెూటల్ వద్ద వారిని కలుసుకొని పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, పీసీసీ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్, బాబర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ల అనుమతులు రద్దు చేయండి

– జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతిపత్రం అందజేత



ప్రజాజ్యోతి/పటాన్ చెరు (జులై16) నూతన కంకర క్రషర్ల అనుమతులు మంజూరు చేయవద్దని మాధారం గ్రామ జె ఏ సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి వినతిపత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదారం గ్రామం ఇదివరకు ఉన్న కంకర క్రషర్లతోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అవి కాక మళ్లీ నూతన క్రషర్ల ఏర్పాటు చేస్తే గ్రామంలో అనేక సమస్యలు ఉత్పన్నమైతాయని, భారీ పేలుళ్ల శబ్దాల దాటికి నిర్మాణ గృహాలన్ని బీటలు వారి కూలిపోయే దశకు చేరుకున్నాయని, ఉన్న క్రషర్లే గ్రామానికి గుదిబండ లాగా మారాయని ఇవి చాలా అన్నట్టు నూతన క్రషర్ల ను మంజూరు చేస్తే మేము గ్రామాన్ని ఖాళీ చేసి బయటకు వెళ్లే పరిస్థితులు వస్తాయని తెలిపారు, తక్షణమే అధికారులు స్పందించి క్రషర్ల ఏర్పాటును మానుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో జెఏసి అధ్యక్షుడు విజయ్ గౌడ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బల్ బీర్,గణేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలో బీసీలకు న్యాయం చేయాలి

– స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ విజ్ఞప్తి



హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి) : జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష రాసే బీసీలకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్(టిజెఎఎ) రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు స్పీకర్ అనుకూలంగా స్పందిస్తూ సమస్యను వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జి(జేసీజే) పరీక్ష ప్రస్తుత నోటిఫికేషన్ బీసీ అభ్యర్థులకు వ్రాత పరీక్ష, వైవా–వోస్ కనీస కట్–ఆఫ్ మార్కుల రిజర్వేషన్ లేకుండా నియమాలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం లాగానే తెలంగాణలో కూడా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ నీటి విడుదల చేయించండి

– జిల్లా కలెక్టర్‌ని కలిసిన నేతలు



కొల్చారం ప్రజాజ్యోతి : సింగూర్ ప్రాజెక్టు నుండి ఘనపూర్ ఆనకట్టకు పంటల సాగుకోసం నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను సోమవారం నాడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరేళి అనిల్ కుమార్, మధుసూదన్ రెడ్డిలు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న వర్షాలు కురువక పోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నీటి విడుదల విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడి వ్యవసాయ సాగు కోసం సింగూర్ నుండి ఘనపూర్ ఆనకట్టకు నీటిని విడుదల చేయించాలని కోరినట్టు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులను పరామర్శించిన సిఐటియు నాయకులు



చేర్యాల ప్రజాజ్యోతి :చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10,12 వ, వార్డులలో గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్మికులు గుస్క యాదగిరి,భూమిగారి మల్లేశం విధులు నిర్వహిస్తుండగా గడ్డి మందు స్ప్రే చేస్తుండగా సొమ్మసిల్లిన భూమిగారి మల్లేశం ను, కాలుకు విషపు పురుగు కాటు వేసిన యాదగిరి ని సోమవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ,చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు.

## పరామర్శ



చిన్నకోడూర్ ,జూలై15 (ప్రజాజ్యోతి):మండల పరిధి పెద్దకోడూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ శ్యామల అంజలి (50)వయస్సు ఇటువల్ల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం రాత్రి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్,మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాజనర్సు, మాజీ ఎంపిటిసి బాల్ నర్స్ ,మాజీ సర్పంచ్ బట్టులింగం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 31 వరకు పొడగింపు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని కవిత తెలిపారు హైదరాబాదులోని బంజారాహిల్స్ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్ తో కూడిన ఉచిత శిక్షణను అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు జూలై 31వ తేదీ వరకు చివరి తేదీని పొడగించినట్లు తెలిపారు. ఆన్లైన్ tsstudycircle. Co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు మూడు లక్షల లోపు ఆదాయ ధ్రువ పత్రం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలు వచ్చిన మెరిట్ ఆధారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు సీట్లు కేటాయించబడతాయని చెప్పారు. అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## పరామర్శ

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :సిద్దిపేట పట్టణం లోని ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన బోనగిరి యాదగిరి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చేర్మెన్ రాజనర్స్, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ పాల సాయిరాం, కౌన్సిలర్ సాయి కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి, తదితరులు ఉన్నారు



# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనాలి

**జగదేవపూర్, జులై15(ప్రజాజ్యోతి)':** రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా మంగళవారం వానాకాలంలో వివిధ పంటల సాగులో ఎరువుల యాజమాన్యం అంశం పై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది. కావున రేపు రైతులందరూ మన మండలంలోని తీగుల్ రైతు వేదిక ద్వారా కార్యక్రమం ఉంటుందని ఏఈఓ శరణ్య తెలిపారు.

# అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేకం

– తొలి పార్థివ లింగ ప్రతిష్టాపన

– శ్రీ బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ గురూజీ



**రాయపోల్ జూలై 15( ప్రజా జ్యోతి)** దౌల్తాబాద్ మండలం లోని దొమ్మట గ్రామంలో శ్రీ గురుదత్త పీఠం ఆధ్వర్యంలో మహాదేవుడికి అరుణాచలేశ్వర ప్రధాన అర్చకులు మహా రుద్ర అభిషేకం, యజ్ఞం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి మధ్యలో ఉన్న కైలాసపురంలో ఉదయం గోపూజ, గణపతి పూజ, మహదేవుడికి రుద్రాభిషేకం, రుద్ర హెూమం, తొలి పార్థివ లింగ ప్రతిష్టాపన అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, హాజరై స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మహా దేవుడిని ప్రార్థించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాటతాజా మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి, గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్ తో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– కొత్త చట్టాలపై అవగాహన కల్పించిన ఏసీపీ రాములు





**శామీర్ పేట్, జులై 15 (ప్రజాజ్యోతి)** ప్రజలు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు తెలిపారు. సోమవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజలకు కొత్త చట్టాలపై పోలీస్ స్టేషన్ లో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా రూపొందించిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాల అంశాలను ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హారిక, అనిత, పరుశురాం, మునీందర్, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### 19న యాదగిరిగుట్టలో జరిగే

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**రాయపోల్ జూలై 15 (ప్రజాజ్యోతి)** మాదిగలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై మరో పోరాటానికై యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఈ నెల 19 న8 రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగలు తెలిపారు. యాదగిరిగుట్టలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో 19 న ఉదయం 11 గంటలకు నిర్వహించే రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొనాలన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మాదిగల ఓట్లపై దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న ప్రేమ మాదిగల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ చేసే కాడ మాత్రం లేదన్నారు. కాబట్టి మాదిగల చిరకాల కోరికైనా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం జరిగే రాష్ట్ర మహా సదస్సును జయప్రదం చేయాలని కోరారు.



# అంగన్వాడి సెంటర్లలో బడి ఈడు పిల్లలకు పోషకాహారం

– ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ



**రాయపోల్హూజులై 15 (ప్రజాజ్యోతి)** చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందని బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలలోపుహాపిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తాయని బాల్య దశ నుంచే పిల్లలకు విద్య, వినయం, క్రమశిక్షణ వంటివి నేర్పించాలని అప్పుడే పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికిహా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుప్రియాల్ అంగన్వాడీ టీచర్లు మహమ్మద్ సుల్తాన, మంజుల, సువర్ణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆయాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**రాయపోల్ జులై 15 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమే వారి సర్వీసులో అనేక ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుందని, వడ్డేపల్లి పాఠశాల నుంచి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి బదిలీ కావడం బాధాకరమని ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో ఉపాధ్యాయులు బదిలీ కావడం జరిగిందని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి లకు పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేశాసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేపల్లి పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు.అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వడ్డేపల్లి పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉందని ఉపాధ్యాయ బృందం అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి పనిచేయడం జరిగిందన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. విద్యార్థులకు వినయ విధేయత కూడిన విద్యాబుద్ధులు చెప్పి వారి ఎదుగుదలకు కృషి చేయడం జరిగిందన్నారు. ఇక్కడ నుంచి బదిలీ కావడం చాలా బాధాకరంగా ఉందని కానీ ప్రభుత్వ ఉద్యోగిగా బదిలీలు తప్పనిసరి కాబట్టి వెళ్లడం తప్పడం లేదన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, సుధాకర్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, సుధాకర్ రెడ్డి, రజిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యాసాగర్, నరేష్, సిఆర్పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గుంట భూమి రిజిస్ట్రేషన్ పై ఆర్డీవోకి వినతి పత్రం: అరుణ్ రాజ్ శేరికర్

**సిర్గాపూర్ జులై 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజ్లంపాడ్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ రాజ్ శేరికర్ సోమవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ చిన్న రైతులు గుంటలల్లో భూములను అమ్ముకొని వారి అవసరాలకు డబ్బుల కోసం అమ్ముకుంటున్నారు. దానికోసం నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలోని మండలల్లో రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆర్డీవోను పిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్లు చేయకపోతే రైతులు ధర్నాకి దిగుతారని ఆర్డో గారికి చెప్పటం జరిగింది.



# కడ్వల్‌లో పంట పొలాలను సందర్శించిన అగ్రికల్చర్ ఏడీఏ



**సిర్గాపూర్ జులై 15(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్వల్ గమంలో సోమవారం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.నూతన్ కుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ ఆధ్వర్యంలో వరి నారు మడులు, పంట పొలాలను సందర్శించారు. వర్ష కాలం సమయంలో రైతులకు వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు , నాట్లు వేసే విధానం, కలుపు మందులను వాడు విధానం, ఎంత మోతాదు వంటి వాటి గురించి సూచనలు చేయడం జరిగినది. ముఖ్యంగా వరి పంటలో మొదటి, మూడవ దఫాలో పొటాష్ ను ఖచ్చితంగా ఎకరానికి 20 కిలోల చొప్పున వెయ్యాలి, పొటాష్ వలన మొక్కలకు వ్యాధులను తట్టుకునే శక్తి పెరిగి మొక్క బలంగా ఎదుగుతుంది. నాట్లు వేయడానికి 15 రోజుల ముందుగా పొలాన్ని దమ్ము చేయుట ప్రారంభించి 2-3 దఫాలుగా మురుగు దమ్ము చేయాలి. నాట్లు వెయ్యాల్సిన పొలంలో పచ్చి రొట్ట ఎరువు కలియ దున్నాలంటే కనీసం 20-25 రోజుల ముందు కలియ దున్ని బాగా చిక్కిన తర్వాత నాట్లు వెయ్యాలి. త్వరగా చివకడం కోసం సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ జల్లి కలియదున్న వచ్చు. నాట్లు వేయడానికి ముందు పొలమంతా సమానంగా చదును చేసుకోవాలి. రేగడి భూముల్లో నాట్లు వేయడానికి 2 రోజులు ముందుగానే దమ్మపూర్తి చేసి ఆతర్వాత నాట్లు వెయ్యడం మంచిది. 4-6 ఆకులున్న నారును ఉపయోగించాలి. ముదురు నారు నాటితే దిగుబడులు తగ్గుతాయి. నాటిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ బాటలు తీయటం వలన పైరుకు గాలి, వెలుతురు బాగా సోకి చీడపీడల ఉధృతి కొంత వరకు అదుపు చేయవచ్చు. ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు వేయడానికి ఇంకా పైరు పరిస్థితిని గమనించడానికి ఈ బాటలు ఉండవచ్చు. ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒక సారి, రెండు పంటలు పండించే పొలాల్లో ప్రతి రబ్బీ సీజన్లో ఆఖరి దమ్ములో ఎకరాకు ఇరవై కిలోల జింకు సల్ఫేట్ వేయ్యాలి. లేదా పైరుపై జింకు లోపం కనిపించ గానే లీటరు నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ కలిపి 5 రోజుల వ్యవధిలో 2,3, సార్లు పిచికారి చేయ్యాలి. భాస్వరం ఎరువుతో జింకు సల్ఫేట్ ను కలిపి వేయరాదు. కనీసం 3 రోజుల వ్యవధి ఉండాలి. జింకు సల్ఫేట్ ద్రావణంలో పురుగు/తెగుళ్ళ మందులు కలుప రాదు. ఈ విధమైన వ్యవసాయానికి సంబంధించిన సలహాలను సూచనలను ఏడీఏ కే.నూతన్ కుమార్ రైతులకు అవగాహనా చేశారు.

# స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో ఘనంగా స్వాతి నక్షత్ర మహోత్సవం

## - పంచ కలశ అభిషేకం



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం పుల్లూరు బండ పై నరసింహ జయంతి నక్షత్రం అయిన స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవం లో గ్రామ పెద్దలు.. భక్తులు ఉత్సవం లో పాల్గొన్నారు. నరసింహ జయంతి నక్షత్రం అయిన స్వాతి నక్షత్రం రోజున ప్రతినెలా బండపై ఉత్సవం జరుగుతుంది. సోమవారం స్వాతి నక్షత్రం రోజున ఉదయం స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామికి శాస్త్రోక్తంగా పంచ కలశ అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాన్ని హోమగుండం వద్ద ఏర్పాటు చేసి సుదర్శన నారసింహ హోమం ఘనంగా నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య.. పొడిచేటి శ్రీనివాసా చారి.. పొడిచేటి రామకృష్ణ, చైతన్య, పవన్ కుమార్ సాయి కృష్ణ ల నేతృత్వం లో ఉత్సవం జరిగింది. ఉత్సవం లో గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి రెడ్డి,గ్రామ నాయకులు ప్రదీప్ రావు, రామారావు, సుధాకర్, మురికి శ్రీనివాస్, దేశెట్టి తిరుపతి, ఒగ్గు మురళి,గ్రామ యువకులు భక్తులు పాల్గొన్నారు

# పాలకుర్తి ప్రెస్ క్లబ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## - ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్



**పాలకుర్తి, జూలై 15,(ప్రజాజ్యోతి):-** పాలకుర్తి మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలకుర్తి ప్రెస్ క్లబ్ సమాజ హితం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గూడూరు లెనిన్,చెరిపెల్లి అశోక్ లు అన్నారు. సోమవారం పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పాలకుర్తి ప్రెస్ క్లబ్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వాళ్ళ పద్ధతి మార్చుకోకపోతే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.అదేవిదంగా వివిధ ప్రభుత్వ యంత్రాంగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై వారి పనితీరుపై, పర్యవేక్షణ కోసం వెళ్ళిన సందర్భంలో కొంతమంది యజమాన్యాలు కావాలని తమను బెదిరింపులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పాలకుర్తిలో కొంతమంది వ్యక్తులు సంస్థలు వర్తక సంఘాలు పాలకుర్తి ప్రెస్ క్లబ్ పేరుతో నకిలీ జర్నలిస్టులు చలామణి అవుతున్నారని, నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని, పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వ ఆమోదిదంతో గుర్తింపు పొందిన పత్రికలలో చానల్లో పనిచేసే వారే ఉన్నారని స్పష్టం చేశారు. పాలకుర్తి ప్రెస్ క్లబ్ పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు, ఈ సమావేశంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మాసంపల్లి నాగన్న, ఉపాధ్యక్షులు బండిపెల్లి మధు, గజ్జి సంతోష్ కుమార్ ,గాదెపాక కిరణ్, అబ్బోజ్ యాక స్వామి, కొత్తకొండ శ్రీనివాస్, వన్నాల ధనుంజయ్, తాడూరి రమేష్, కోల రాము, కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## - ప్రభుత్వ చీఫ్ విప్ బీర్లఅయిలయ్య





**మల్కాజిగిరి, జూలై 15, (ప్రజాజ్యోతి):** బోనాల పండుగను అంగరంగవైభవంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ బీర్లఅయిలయ్య అన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ ఆలయాలకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం ఒక్కో దేవాలయానికి (రూ1 లక్ష 37 వేలు) చెక్ లను సోమవారం ఆయన మల్కాజిగిరి వాణి నగర్ లోని విజయ వినాయక ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోస్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. ప్రజలందరిపై అమ్మవారి దయ ఉండాలన్నారు. రాష్ట్రంలో బాగా వర్షాలు కురిసి పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బోనాల ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మాజీ కౌన్సిలర్ జి.రామకృష్ణ, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ , సీనియర్ నాయకులు బికె శ్రీనివాస్, మహేందర్ గౌడ్,వెంకటేష్,బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశు రాంరెడ్డి,మురుగేశ్, జేఏసీ వెంకన్న, ఉస్మాన్, ఇబ్రహీం, మేకల రాము యాదవ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్,ఆలయాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న కాలువలు

## - రానున్న రోజుల్లో రైతంగానికి పెను సవాల్

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్






**భూపాలపల్లి బ్యూరో జులై 15 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఎర్ర చెరువు నుండి మందర చెరువు వరకు పూర్వం నుండి ప్రధానమైన కాల్వలను కొందరు వారి వారి భూములను కాపాడుకోవడానికి కాల్వలను సైతం కబ్జా చేస్తున్నారు. సోమవారం రోజు మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ అధికారులు వీటిపై విచారణ చేసి ఎర్ర చెరువు కాలువలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.నివారణ చర్యలు తీసుకోకుండా ఉంటే రానున్న వర్షాకాలం మండల వాసులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం చాలా ఉన్నాయనీ ఎర్ర చెరువు మత్తడి పారినప్పుడు వాటి వరద ఇటు నుండి పోవడానికి ఆస్కారం లేకుండా కాల్వలను పూర్తిగా కబ్జా చేశారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రైతాంగానికి ఈ ప్రాంత వాసులకు ఇబ్బందికర పరిస్థితులు లేకుండా చూడాలని గతంలో కూడా అధికారుల దృష్టికి తీసుకపోగా కొందరిపై చర్యలు తీసుకున్న సమయంలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని వారిని కాపాడారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను కోరారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

## - ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలలో ర్యాలీ నిర్వహించిన అంగన్వాడి టీచర్



**శామీర్ పేట్, జులై 15 (ప్రజాజ్యోతి)** మూడేళ్ల లోపు చిన్నారులను ప్రభుత్వ అంగన్వాడీలలో చేర్పించాలని ఎంపీడీవో మమతాబాయి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రం శామీర్ పేట లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శామీర్ పేట ఎంపీడీవో మమతాబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మూడేళ్ల పిల్లలను ఈ కార్యక్రమాన్ని చిన్నారుల తల్లిదండ్రులు ముందుకు వచ్చి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చేత పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. తుర్కపల్లిలో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ ఇద్రి జ్యోతి, అంగన్వాడి టీచర్లు నిర్మల, శకుంతల, రమాదేవి, భవాని, షఫ్పీ, అనురాధ, విజయలక్ష్మి, సుజాత, జయ, లావణ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మమత, వినీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పయనీర్ యూనిట్‌గా రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్

– యూపీలో విద్యుత్ సుంకం మినహాయింపు ప్రకటన

**సోమాజిగూడ,జులై15(ప్రజాజ్యోతి) :** ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని వైర్ రాడ్‌లు, బిల్లెట్‌లు, ఫ్లాట్‌లు వంటి స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉన్న రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ కంపెనీ స్టీల్ మెల్టింగ్ యూనిట్‌ను పారిశ్రామిక ,సేవా రంగ పెట్టుబడి విధానం కింద పయనీర్ యూనిట్‌గా ప్రకటించినదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. 2004లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నుండి రూ. 4.72 కోట్లు విద్యుత్ సుంకం మినహాయింపును కోరిందని పేర్కొన్నారు. కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం,వార్షిక ఆదాయాల నివేదికలో పూర్తి సంవత్సరానికి ఆదాయం రూ.492.83 కోట్లుగా పిఎటి మార్జిన్ 4.78శాతంగా ఉందని కంపెనీ పేర్కొన్నది. స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులపై దృష్టి సారించి, లీన్ ఖర్చు-నిర్మాణాన్ని కొనసాగిస్తూ సామర్థ్యం, వినియోగ స్థాయిలను పెంచడానికి కంపెనీ తన ప్రణాళికను కూడా ప్రకటించిందని పేర్కొన్నారు. ఫండ్ రైజ్, డెట్ రిజల్యూషన్ బ్యాలెన్స్ షీట్‌ను బలోపేతం చేసిందని, మార్కెట్‌లో వృద్ధిని ప్రభావితం చేయడానికి రాఠీ సుదీర్ఘ స్టెయిన్‌లెస్ స్టీల్ కోసం ఉత్తర భారతదేశంలో గణనీయ-ౖమైన మార్కెట్ వాటాను కలిగి ఉందని పేర్కొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు



**గద్వాల జూలై 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి 18 పిర్యాదులు రాగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు.ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆయా సర్కిల్ అధికారులకు, ఎస్సై లకు సూచించారు. పట్టదగిన నేరాలలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ బాధితులకు భరోసానిచ్చారు. అలాగే సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా పిర్యాదు దారులకు సూచించారు. సోమవారం వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి 10 పిర్యాదులు, గొడవలకు సంబందించి 01, ప్లాట్స్ కబ్జా కు సంబంధించి -02,పత్తి పంటను నాశనం చేయుటకు కు సంబంధించి -01,ఫోర్జరీకి సంబంధించి - 01పిర్యాదు, వేదింపులకు సంబందించి - 01,ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు రావడం జరిగింది.

# సర్వే నెంబర్ 1 రైతులకు న్యాయం చేయండి

– తాహశీల్దార్ బిక్షపతికి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాజ్యోతి/పటాన్ చెరు (జులై16)** జిన్నారం మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబరు 1 లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని సోమవారం రోజు కాంగ్రెస్ నాయకులు జిన్నారం తహశీల్దార్ భిక్షపతి కి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 1 %ఎవీణూ% ల్యాండ్ పూలింగ్ కు కేటాయించిన స్థలాన్ని రద్దు చేసి యధావిధంగా రైతులకు ఇవ్వాలని %ఖ+ ××జ% కి కేటాయించిన భూమి ని తిరిగి రైతులకు అప్పచెప్పాలని,గ్రామ అభివృద్ధి కి కేటాయించిన స్థలంలో నిరుపేదలకు 100 గజాల చొప్పున కేటాయించలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పుట్టి భాస్కర్, నరేష్,నరేందర్ గౌడ్,ప్రదీప్ గౌడ్,రమేష్,విట్ఠల్,తదితరులు పాల్గొన్నారు



# మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు

– ఉద్దెమర్రిలో వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్సై మునిందర్



**శామీర్ పేట్, జూలై 15, (ప్రజాజ్యోతి)** మైనర్లు, లైసెన్సు లేని వ్యక్తులు వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని శామీర్ పేట్ ఎస్సై మునిందర్ అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహన పత్రాలను పరిశీలించారు. ఎస్సై మునిందర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల ధృవపత్రాలు ఉండాలని సూచించారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలను, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తులను గుర్తించి పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇక నుంచి నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారి పై ప్రత్యేక ద్రుష్టి పెట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పోలీసు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఏఎస్సై అమృత, సిబ్బంది రాజు, లావణ్య పాల్గొన్నారు.

# క్రషర్ల అనుమతులు రద్దు చేయండి

– జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతిపత్రం అందజేత





**ప్రజాజ్యోతి/పటాన్ చెరు (జులై16)** నూతన కంకర క్రషర్ల అనుమతులు మంజూరు చేయవద్దని మాధారం గ్రామ జె ఏ సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి వినతిపత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదారం గ్రామం ఇదివరకు ఉన్న కంకర క్రషర్లతోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అవి కాక మళ్లీ నూతన క్రషర్ల ఏర్పాటు చేస్తే గ్రామంలో అనేక సమస్యలు ఉత్పన్నమైతాయని, భారీ పేలుళ్ల శబ్దాల దాటికి నిర్మాణ గృహాలన్ని బీటలు వారి కూలిపోయే దశకు చేరుకున్నాయని, ఉన్న క్రషర్లే గ్రామానికి గుదిబండ లాగా మారాయని ఇవి చాలా అన్నట్టు నూతన క్రషర్లను మంజూరు చేస్తే మేము గ్రామాన్ని ఖాళీ చేసి బయటకు వెళ్లే పరిస్థితులు వస్తాయని తెలిపారు, తక్షణమే అధికారులు స్పందించి క్రషర్ల ఏర్పాటును మానుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో జెఏసి అధ్యక్షుడు విజయ్ గౌడ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బల్బీర్,గణేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలో బీసీలకు న్యాయం చేయాలి

– స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ విజ్ఞప్తి



**హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష రాసే బీసీలకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ (టిజెఎఎ) రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు స్పీకర్ అనుకూలంగా స్పందిస్తూ సమస్యను వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జి(జేసీజే) పరీక్ష ప్రస్తుత నోటిఫికేషన్ బీసీ అభ్యర్థులకు వ్రాత పరీక్ష, వైవా-వోస్ కనీస కట్-ఆఫ్ మార్కుల రిజర్వేషన్ లేకుండా నియమాలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం లాగానే తెలంగాణలో కూడా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ,వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మక్దుంనగర్‌లో మంచినీటి పైపులైన్ వెయ్యండి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ జులై 15(ప్రజా జ్యోతి )** జగతగిరిగుట్ట డివిజన్ మక్దుం నగర్ పొలాలబస్తీ లోని కొన్ని గల్లీలలో మంచినీటి పైపులైన్ వేయలేదని,ఆ గల్లీ వాసులు ప్రధాన రహదారి పై ఉన్న పైపులైన్ నుంచి కనెక్షన్ తీసుకోవడం వల్ల నీళ్లు ఎక్కువగా రావట్లేదని దానివల్ల గాలి వాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కావున వెంటనే గల్లీలలో మంచినీటి పైప్ లైన్ వేయాలని నేడు ప్రజావాణిలో వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, కృష్ణ, సీపీఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, శంకర్ ,అశోక్, వీరారెడ్డి పాల్గొన్నారు



# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ జులై 15(ప్రజా జ్యోతి** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ క్రీ.శ.లద్దిపీర్ల నరసింహ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, గాలి అనిల్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



